చెహోవ్ తొలి కథలు

ఆంటిన్ పావ్‌లోవిచ్ చెహోవ్ (1860-1904)

ఎనిమిది వందలకు పైగా కథలు రాశాడు. ఇవికాక ప్రపంచ ప్రసిద్ధమైన సీగర్, త్రీసిస్టర్స్, అంకుల్ వాన్యా, చెర్రీ ఆర్చర్డ్ ('సంపెంగ తోట'గా శ్రీశ్రీ చేసిన తెలుగు అనువాదం, తెలుగు పాఠకులకు సుపరిచితం) లాంటి నాటకాలూ, ఆనాటి జారిస్టు నేరస్మృతిని అభిశంసిస్తూ రాసిన 'సఖాలిన్' అనే గ్రంథమూ. కష్టాలకెదురీదుతూ రచన ప్రారంభించిన తొలిదశలో చెహోవ్ పుంఖానుపుంఖంగా రాసినవి చిన్నకథలు. హాస్యం, వ్యంగ్యం, కొసమెరుపు ఈ కథల్లో ఎక్కువగా కనిపిస్తాయి. 1880 నుండి 1887 దాకా చెహోవ్ రాసిన కొన్ని కథలు ఇవి.



# కొత్త సంవత్సరం

కొత్త సంవత్సరం పార్టీకి సన్నాహాలు జరుగుతున్నాయి. ఆ రోజే ఇంటి యజమానురాలి పుట్టినరోజు కూడాను.

అతిథులతో ఇల్లు కిక్కిరిసిపోయింది. అందరూ పెద్దవాళ్లే. ఉల్లాసంగాళ్లెవరూ లేరు. కాస్త వయసుమళ్లిన ఇద్దరు పెద్ద మనుషులు ఓ సోఫాలో కూర్చుని పిల్లల పెళ్లి సంబంధాల గురించి మాట్లాడుకుంటున్నారు. ఎక్కడెక్కడ పెళ్లి కావలసిన పిల్లలు ఉన్నారో నెమరేసుకోవడం మొదలెట్టారంటే ఆ చర్చ ఓ పట్టాన తెగదు.

"ఈ రోజుల్లో పెద్దల్ని గౌరవించే కుర్రాళ్లు, దురలవాట్లు లేని కుర్రాళ్లు దొరకటం కష్టం."

"అవునులే. పెంపకాన్ని బట్టి ఉంటుంది. పెద్దవాళ్లెలా వున్నారో పిల్లలూ అలాగే ఉంటారు"

"పెద్దవాళ్లూ అలాగే వున్నారంటే మరి లోకమే అలాగున్నదన్న మాట."

ఓ పక్కన కూర్చున్న మధ్య వయసు స్త్రీలు వీళ్ల జ్ఞానవచనాలను ఏకాగ్రతతో ఆలకిస్తున్నారు.

ఓ యువకుడు గోడల మీది పటాలను పరిశీలిస్తున్నాడు. మరోగదిలో గోలగోలగా వుంది. పడుచు పిల్లలు కొందరు అక్కడే పేకాడుతున్నారు--స్టేక్స్ పెట్టి. ఓ ఏడేళ్ల కుర్రాడు తననూ ఆడనివ్వమని బిగ్గరగా ఏడుస్తున్నాడు. వాడి తప్పేమిటి? ఏడేళ్లుండటమా? స్టేక్స్ ఆడటానికి డబ్బు లేకపోవడమా?

"అరేయ్ నోర్మూసుకుంటావా? నెత్తిమీద నాలుగు వెయ్యమన్నావా? నేనేం అనన్లే బాబూ. మీ అమ్మే వచ్చి నీ చెవులు పీకి చేతిలో పెడుతుంది."

"అబ్బా. నేను బిజీగా ఉన్నాను. నువ్వే రెండు తగిలించకూడదూ?" అంటోంది వాళ్లమ్మ మరో గ్రూపులో ఆడుతూ.



ఇద్దరు టీనేజి బ్యూటీలు ఒకరి డ్రెస్సులొకరు ఈర్ష్యగా చూస్తూ పొలైట్‌గా నవ్వుతున్నారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన కుర్రాడు వాళ్లను ఇంప్రెస్ చెయ్యడానికి నానా యాతన పడుతున్నాడు.

"ప్రేమ బాగానే వుంటుందనుకో కాని అమ్మో పెళ్లంటే చాప్టర్ క్లోజ్. నేనైతే ఇప్పట్లో చచ్చినా పెళ్లిచేసుకోను."

"ఈ పాలవళ్ల కుర్రాళ్లు ప్రేమల గురించి మాట్లాడటమెందుకో?" అంటుందో పిల్ల కుర్రాణ్ణి ఆటపట్టిస్తూ.

అప్పటికే మందు బాగా తాగించాడేమో, దయారెచ్కిన్‌కు ఆకలి దంచేస్తున్నది. పార్టీకి ఇంకా టైమున్నది. అప్పటిదాకా వుండలేడు. అటూ ఇటూ చూసి వంటింట్లోకి ప్రవేశించాడు.

"కాస్త స్నాక్స్ ఏమన్నా వుంటే ఇవ్వకూడదూ!"

"నా మొహం అన్నీ ఇప్పుడే తినేస్తే పార్టీ టైంకేం మిగుల్తాయి మరి?"

"అబ్బా! రెండు ముక్కలు తింటే ఏమవుతుంది?"

"ఏయ్. వెళ్లు గెటవుట్. మళ్లీ వంటింట్లో కొచ్చావంటే గరిటెతో వాతలు పెడతాను"

దయారెచ్కిన్ నిట్టూర్చి బైటికొస్తాడు. గడియారంలో పదకొండూ ఎనిమిది నిమిషాలయ్యింది. ఇంకా యాభైరెండు నిమిషాలాగాలా! ఇంతసేపూ డ్రింక్ లేక, తిండిలేక వుండటం ఎలా? రైలుకోసం అయిదుగంటలయినా హాయిగా నిరీక్షించవచ్చు. కాని డ్రింకు కోసం అయిదునిమిషాలు వెయిట్ చెయ్యడం కూడా దుర్లభం... ఎవరూ చూడటంలేదని గమనించి గడియారం ముల్లు ఓ అయిదు నిమిషాలు ముందరికి జరుపుతాడు.

మళ్లీ వంటింట్లోకెళ్లి, "గెస్టులను నువ్వు తిండిపెట్టక చంపేస్తున్నావు. వాళ్లేమనుకుంటారూ..."

"కాస్త ఓపిక పట్టు బాబూ. మా నాయనే. వంటింట్లోకి మాత్రం రాకు"

మందు విరహాన్ని భరించలేని





# స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టొచ్చా?

స్టాక్ మార్కెట్‌లో చాలా మంది ఇన్‌వెస్టర్‌లు పెట్టుబడులు సరైన సమయంలో (Entry) పెట్టినప్పటికి సరైన సమయంలో అమ్మలేక (Exit) చేతులు కాల్చుకుంటున్నారు. సరైన సమయంలో అమ్మకాలు చేసిన వారే స్టాక్ మార్కెట్‌లో విజయం సాధిస్తారు. ఐ టి బూమ్ తరువాత చాలామంది ఇన్‌వెస్టర్లు స్టాక్‌మార్కెట్‌కు దూరంగా ఉంటున్నారు. ఈక్విటీ మార్కెట్‌లో పెట్టుబడులకు ప్రస్తుతం సరైన సమయమేనా అనే విషయాన్ని పరిశీలిద్దాం.

వడ్డీ రేట్లు గత కొన్ని సంవత్సరాలుగా తగ్గిపోతున్నాయి. బ్యాంకు వడ్డీరేట్లు, స్మాల్ సేవింగ్స్ ఇన్‌వెస్ట్‌మెంట్స్, పోస్టల్ సేవింగ్స్, చివరకు రిజర్వు బ్యాంక్ బాండ్స్ మీద వడ్డీ రేట్లు కూడా తగ్గిపోయాయి. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ వారు కూడా గ్యారెంటీ రిటర్న్ స్కీములు తగ్గించారు. ప్రూడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్, ఓమ్ కోటక్ కంపెనీలు కూడా గ్యారెంటీ రిటర్న్ స్కీములు తగ్గించాయి. ఈ స్థితిలో ఈక్విటీ మార్కెట్‌లో పెట్టుబడులు దీర్ఘకాలానికి మంచి ఫలితాలనిస్తాయి.

గత కొన్ని సంవత్సరాలుగా హోమ్ లోన్ మీద వడ్డీరేట్లు తగ్గాయి. చిన్న చిన్న ఉద్యోగులు కూడా ఇప్పుడు 30 నుండి 35 సంవత్సరాల వయసు వచ్చేసరికి స్వంత ఇంటి గురించి ఆలోచిస్తున్నారు. ఇదివరకు 40 నుండి 45 సంవత్సరాల తరువాత ఇంటి నిర్మాణం గురించి ఆలోచించేవారు. గృహ నిర్మాణానికి ఇచ్చే లోన్ల మీద వడ్డీరేట్లు పడిపోవటంతో ఈ పరిశ్రమ బాగా వృద్ధి చెందుతోంది. ఇప్పుడు అన్ని బ్యాంకులు గృహనిర్మాణ రంగం మీద దృష్టి సారించి ఎక్కువ నిధులు ఈ రంగానికి కేటాయిస్తున్నాయి. గృహ నిర్మాణ రంగం మీద సిమెంట్, స్టీలు, రంగుల వంటి పరిశ్రమలే కాక 250 ఇతర రంగాలు ఆధారపడి ఉన్నాయి. ఈ 250 రంగాల లాభదాయకత వచ్చే కొద్ది సంవత్సరాలలో బాగా వృద్ధి చెందుతుంది.

గత కొన్ని సంవత్సరాల నుండి స్టాక్‌మార్కెట్లో భారీ మార్పులు సంభవించాయి. ఇప్పుడు షేర్ సర్టిఫికెట్ పోయి డిమెటిరియలైజేషన్ మొదలైంది. బదలాని రద్దు చేశారు. దేశంలోని అన్ని స్టాకు మార్కెట్‌లలో ఒకే రకమైన సెటిల్‌మెంట్ పద్ధతి ప్రవేశపెట్టారు. డెరివేటివ్ మార్కెట్ ప్రారంభమైంది. ఇండెక్స్ ఫ్యూచర్ కాకుండా షేర్స్‌లో ఫ్యూచర్స్ ప్రారంభమైనాయి. మార్కెట్‌లో స్పష్టత (Transparency) బాగా ఉంది.

3 సంవత్సరాల సుదీర్ఘ బేర్ ఫేజ్‌ను చూశాము. సెన్‌సెక్స్ 6000 నుండి 2700 దాకా పడిపోయింది. టెక్నికల్ చార్టులు కూడా బేర్ ఫేజు నుంచి బయటకు వచ్చినట్లు స్పష్టంగా సూచిస్తున్నాయి. ఇది 2 సంవత్సరాల బుల్ మార్కెట్‌కు నాంది. అంతర్జాతీయ మార్కెట్లు కూడా కరెక్షన్ ఫేజు దాటాయి. కనుక స్టాకు మార్కెట్‌లో పెట్టుబడులకు ఇది సరైన సమయం.

20 నుంచి 35 సంవత్సరాల వయసు గలవారు తమ సేవింగ్స్‌లో 40 శాతం ఈక్విటీలో పెట్టుబడి పెట్టవచ్చు. 35 నుంచి 50 సంవత్సరాల వరకు వయసుగలవారు 30 శాతం, 50 సంవత్సరాలపై బడిన వారు 20 శాతం తమ సేవింగ్స్‌లో పెట్టుబడి పెట్టవచ్చు.

దేశంలో రాజకీయ అనిశ్చితి లేదు. గుజరాత్‌లో బి.జె.పి.కి స్పష్టమైన మెజారిటీ వచ్చింది. పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియలో కొంత జాప్యం జరిగినప్పటికి సజావుగానే సాగుతోంది. బిపిసిఎల్, హెచ్‌పిసిఎల్, నాల్కో, షిప్పింగ్ కార్పొరేషన్‌ల డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ సజావుగా సాగుతుందని ఆ శాఖమంత్రి అరుణ్‌శౌరి చెపుతున్నారు. సరిహద్దు వెంట ఉద్రిక్తత చాలావరకు సడలింది. యుద్ధ భయం లేదు. ఈ కారణాలచేత స్టాకు మార్కెట్ బాగా పుంజుకుంటుంది.

ఏ కంపెనీలో పెట్టుబడి పెట్టాలి అన్నదానికి స్పష్టమైన సూత్రాలంటూ ఏమీ లేవు. కంపెనీ ప్రమోటర్లు, కంపెనీ లాభదాయకత, పారదర్శకత ఇవి అన్ని దృష్టిలో వుంచుకుని పెట్టుబడులు పెట్టాలి. పాత తరానికి చెందిన ఎకానమీ షేర్లలో 65 శాతం కొత్త తరానికి చెందిన ఎకానమీ షేర్లలో 35 శాతం పెట్టుబడులను పెట్టడం మంచిది. ధరలు తక్కువగా ఉన్నప్పుడు, కంపెనీ వాల్యుయేషన్ తక్కువగా ఉన్నప్పుడు షేర్లు కొనాలి. కొన్న తరువాత కంపెనీ పరిస్థితిని, ఆర్థిక ఫలితాలను, కంపెనీ చేతిలో ఆర్డర్లను నిశితంగా పరిశీలిస్తుండాలి. మొత్తం పొదుపు మొత్తాన్ని ఒకేసారి పెట్టుబడి పెట్టకుండా కొంచెం కొంచెం ఇన్‌వెస్ట్‌మెంట్ చేయడం మంచిది. షేర్ ధర 20నుంచి 30 శాతం వరకు పెరిగితే కొంత భాగం అమ్ముకోవాలి. ఇవి అన్నీ చేయలేనివారు మంచి ఫలితాలను చూపిస్తున్న ఈక్విటీ ఫండ్‌లో పెట్టుబడి పెట్టడం మంచిది.



**టి. హరిపార్థసారథి**
కృష్ణరాజ్ సెక్యూరిటీస్,
405, రాఘవరత్న టవర్స్, హైదరాబాద్
500 001

మరో యువకుడు గడియారం ముల్లును మరో ఏడు నిమిషాలు ముందుకు జరుపుతాడు.

ఏడుపు ఆపిన ఏడేళ్ల కుర్రాడు గడియారాన్ని తీక్షణంగా పరీక్షిస్తాడు. సరిగ్గా పన్నెండు గంటలకు అందరూ ఒక్కసారి పెద్దగా "హాపీ న్యూయియర్' అంటే వినాలని మహా కోరికగా వుంది. కుర్చీ వేసుకుని ముల్లు మరో అయిదునిమిషాలు ముందుకు జరుపుతాడు.

"ఆహో. న్యూయియర్ వచ్చేస్తోందిరోయ్.. వచ్చేసింది వచ్చేసింది"

"ఎక్కడ వచ్చేసిందీ ఇంకా టైముంది" అంటూ వయసుపెరగని మరో యువకుడు కొత్త సంవత్సరాన్ని మరో ఆరునిమిషాలు త్వరగా ఆహ్వానించడానికి ప్రయత్నం చేస్తాడు.

కొత్త సంవత్సరానికి సరిగ్గా పదకొండు నిమిషాలుంది. దయారెచ్కిన్, యితర్లూ టేబుల్ అరేంజి చేయడంలో నిమగ్నమవుతారు.

వంటపనిలో నిమగ్నమయిన ఇల్లాలికి గడియారం చూసి గుండె దడవస్తోంది.

'హారి భఘవంతుడా ఇంకా వంటా కానేలేదు. అప్పుడే పన్నెండు కావస్తోందా!' అంటూ తనను తాను తిట్టుకుని గడియారాన్ని తిట్టి ముల్లు ఇరవై నిమిషాలు వెనక్కి తిప్పుతుంది.

'కోతి వెధవలు మరికాసేపు వెయిట్ చేస్తే నష్టమేం లేదులే' అనుకుని తృప్తిగా నిట్టూరుస్తుంది.

*రష్యన్ మూలం: చెహోవ్*
*తెలుగు గొంతు: కరుణారుణ*